ప్రజాశక్తి
సోమవారం 19 ఆగస్టు 2024 5 అనంతపురం

తుంగభద్ర స్టాప్‌గేటు ఏర్పాటు చేసిన నిపుణులు, కార్మికులకు సిపిఎం అభినందనలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంతో నీటి వృథాను అరికట్టేందుకు నిపుణులు, కార్మికులు చేసిన కృషికి సిపిఎం జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉధృతంగా ఉన్న నీటి ప్రవాహంలో స్టాప్ గేటు అమర్చే సాంకేతికతకు కారణం సైన్స్ అన్నారు. నూతన సవాళ్లను శాస్త్ర విజ్ఞానమే పరిష్కరించిందన్నారు. తుంగభద్ర డ్యాంకు ఏర్పడిన ప్రమాదం నుంచి తాత్కాలికంగా బయటపడ్డా, శాశ్వతంగా చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. డ్యాం భద్రతపై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమాంతర కాలువ నిర్మాణానికి కర్నాటక ప్రభుత్వంతో వెంటనే చర్చలు ప్రారంభించాలని కోరారు.

పుట్టపర్తి ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ జరిగేనా..!

◆ కేంద్ర విమానయాన మంత్రి ప్రకటనతో సర్వత్రా చర్చ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పుట్టపర్తి ఎయిర్‌పోర్టు పునరుద్దరణ జరుగుతుందా అన్న చర్చ ప్రారంభమైంది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రాష్ట్రంలో కొన్ని విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్టు చేసిన ప్రకటనతో ఈ విమానాశ్రయంపై చర్చ మొదలైంది. అందులో ఈ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ నేపథ్యంలో పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధి అంశం ముందుకొచ్చింది. ఇదే అనేక సందర్భాల్లో చర్చకొస్తున్నా తరువాత కదలిక ఉండటం లేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగానున్న రామ్మోహన్ నాయుడే మంత్రిగానూ ఉండటంతో ఈసారి విమానాశ్రయాల్లో కదలికొచ్చే అవకాశాలున్నాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

2008 వరకు విమానాలు

పుట్టపర్తి విమానాశ్రయం 1990వ సంవత్సరం నవంబర్ 24వ తేదీన ప్రారంభించారు. అప్పట్లో అత్యవసర వైద్యసేవల నిమిత్తం దీన్ని ఏర్పాటు చేశారు. 7315 అడుగుల రన్‌వే కలిగిన ఈ విమానాశ్రశయం ప్రయివేటుదిగా ఉంది. 2005లో బెంగళూరు నగరానికి వారానికి మూడు సర్వీసులు నడిచేవి. 2006వ సంవత్సరం నుంచి ముంబాయి, చెన్నై నగరాలకు విమాన సర్వీసులను ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఆపరేట్ చేసింది. ఇదే కాకుండా డెక్కన్ కమిన్సుడే ఎయిర్‌లైన్స్ సర్వీసులు నడిచాయి. 2008 నుంచి పూర్తిగా సర్వీసులు రద్దు చేయబడ్డాయి. అప్పటి నుంచి విమానాశ్రయంకు ఎటువంటి విమానాల రాకపోకల్లేవు. ఎప్పుడునా ముఖ్యమంత్రులు జిల్లాకు విచ్చేసిన సమయంలో వచ్చేవిమానాలే ఉంటూ ఉన్నాయి.

మహర్దశ వచ్చేనా

పుట్టపర్తి విమనాశ్రయం అభివృద్ధిలో ఎటువంటి కదలిక వస్తుందో చూడాల్సి ఉంది. ప్రయివేటుగానున్న ఈ విమానాశ్రయంలో సత్యసాయి బాబా మరణం తరువాత నుంచి ముఖ్యులు కూడా ఇక్కడికి రావడం లేదు. దీంతో ఖాళీగా ఉంటూ వస్తోంది. దీన్ని ప్రభుత్వపరంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే రకమైన ప్రకటన 2016లోనూ వెలువడింది. అయితే కార్యరూపం దాల్చలేదు. దీన్ని పూర్తిస్థాయి కమర్షియల్ చేయాలంటే ఇప్పుడున్న రన్‌వే సరిపోదని, భూసేకరణ మరింత చేయాలన్న ప్రతిపాదనలూ అప్పట్లో వచ్చాయి. రైతుల నుంచి వ్యతిరేకత కూడా వచ్చింది. ఆ తరువాత దీనిపై దృష్టి లేకపోవడంతో ఆగిపోయింది. ఇప్పుడు దీని అభివృద్ధి ఏ రకంగా ముందుకు సాగనుందన్నది చూడాల్సి ఉంది.

మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజల గుండెల్లో 'గద్దర్' చెరగని ముద్ర

జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

ప్రజాశక్తి- అనంతపురం అర్బన్

ప్రజల గుండెల్లో ప్రజా గాయకుడు గద్దర్ చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బహుజన యువసేన సామాజిక న్యాయ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ డిపిఆర్‌సి సమావేశ మందిరంలో ఆదివారం ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ ఛైర్‌పర్సన్ పాల్గొన్నారు. మొదటగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో గద్దర పేరు చెరగని ముద్రగా నిలిచిందన్నారు. ఉద్యమం ఏదైనా సామాజిక స్పృహ కల్పించే ఏ అంశం అయినా, గద్దర్ పాట గర్జించిన తీరు ప్రజలను మేల్కొల్పిందని తెలిపారు. సమాజానికి జానపద సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలు ముందుకు తీసుకు వెళ్ళడమే గద్దర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని వివరించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె డా॥వెన్నెలమ్మ, అరుణోదయ సాంస్కృతిక కళామండలి గౌరవ అధ్యక్షులు విమలక్క, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చెర్ల హరి తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమం ఎంవి.రమణ జీవితం

◆ఆయన పోరాట స్ఫూర్తిని అనుసరిద్దాం ◆సంస్మరణ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ఎంవి.రమణకు నివాళులు అర్పిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విప్లవోద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి సిపిఐ సీనియర్ నాయకులు ఎంవి.రమణ అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. ఆదివారం నగరంలోని లలిత కళపరిషత్‌లో ఎంవి.రమణ సంస్మరణ సభను నిర్వహించారు. సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నారాయణతో ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాదాగాంధీ హాజరయ్యారు. ముందుగా రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఎంవి.రమణ 60 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా విప్లవోద్యమంలో పని చేశారన్నారు. ఆయన మతి పార్టీ, విప్లవోద్యమానికి, పీడిత వర్గాలకు లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ప్రస్తుత కర్తవ్యం అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ మాట్లాడుతూ రమణ కమ్యూనిస్టు పార్టీలో పాత నాయకుల తరానికి కొత్త తరానికి వారధిలా పని చేశారన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమంలో రమణ పాల్గొన్నారన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాయలసీమ కరవు నుంచి గట్టెక్కినప్పుడే రమణ లాంటి వారి ఆశయం నెరవేరుతుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ వామపక్ష ఐక్యత పోరాటాలకు రమణ ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మరణం ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. రమణ ఆశయ సాధనకు సిపిఎంగా వామపక్షాలుగా ముందుండి పోరాడుతామన్నారు. ఈ సంస్మరణ సభలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, సిపిఐ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, సిఎం.బాషా, ఎస్‌కెయు రిజిస్ట్రార్ రమేష్ బాబు పాల్గొన్నారు.

డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి

◆ అతివేగం, మద్యపానం ప్రమాదకరం
◆ రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు
◆ జిల్లా రవాణాశాఖ అధికారి ఎన్. కరుణ సాగర్ రెడ్డి

ఎన్.కరుణ సాగర్ రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ద్విచక్ర వాహనం మొదలుకొని ఇతర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎన్.కరుణ సాగర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించిన వాటిని అతిక్రమించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. లైసెన్స్ లేకుండా, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, వాహనాల కండీషన్ లేకపోవడం తదితర కారణాలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. 18 ఏళ్ల నిండని, పరిపక్వం లేని పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదకరం. ఇలాంటి వాటిని అరికట్టడానికి ప్రభుత్వం జిల్లా రవాణా శాఖ అధికారి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఈ శాఖ ద్వారా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తున్నాం'. అని జిల్లా రవాణా శాఖ అధికారి ఎన్.కరుణసాగర్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన పలు విషయాలను పంచుకున్నారు.

ప్రశ్న : డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే నిబంధనలు ఏమిటి.?

ఎంవిఐ : తప్పనిసరిగా 18 ఏళ్ల నిండి ఉండాలి. వాహనం కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్ అవుతుంది. మొదటగా రవాణా శాఖ కార్యాలయం నుంచి ఎల్ఎల్ఆర్ లైసెన్స్ ఇవ్వస్తారు. నెలరోజుల తరువాత మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వాహనం నడిపే విధానాన్ని పరీక్షిస్తారు. అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేస్తారు. ఒక్క లైసెన్స్ పొందడానికి మాత్రమే కార్యాలయానికి రావాల్సి ఉంటుంది. డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్, పుట్టిన తేదీ, 18 ఏళ్ల నిండినట్లు ఏదైనా గుర్తింపు కార్డు నకలును దరఖాస్తుకు జత చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న:వాహన తనిఖీల్లో మీ శాఖ అధికారులు ప్రధానంగా గుర్తించే అంశాలు ఏమిటి.?

ఎంవిఐ : మా శాఖ అధికారులు తనిఖీల్లో ప్రధానంగా వాహనాల లైసెన్స్, పర్మిట్, ఫిట్నెస్, టాక్స్ చెల్లింపు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవా అనే అంశాలను పరిశీలిస్తారు. ఇందులో ఏది లేకున్నా జరిమానా విధిస్తాం. లైసెన్స్ లేకుంటే రూ.5వేలు జరిమానా కట్టాలి. వాహనాలకు తప్పనిసరిగా బీమా చేయించి ఉండాలి. వాహనాల ఫిట్‌నెస్‌పై ప్రతి రెండేళ్లకు ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలి. మా శాఖ అధికారులు రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహనాలు తనిఖీలు చేస్తుంటారు. వాహనాల కెపాసిటీ మించి లోడింగ్ ఉన్న వాహనాలకు అపరాధ రుసుం వసూలు చేస్తాం. వాహన పన్ను కట్టకున్నా కేసు నమోదు చేస్తాం.

ప్రశ్న:జిల్లాలో ఎన్ని రవాణా శాఖ కార్యాలయాలు ఉన్నాయి.? ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి.?

ఎంవిఐ: జిల్లాలో హిందూపురం, కదిరి, ధర్మవరంలో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. వాహన ప్రమాదాలు జరిగినప్పుడు మా శాఖ అధికారులు పరిశీలిస్తారు. వాహనాల ప్రమాదాలు, నివారణ చర్యలపై నెలకు ఒకసారి పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ఉంటాం. ఇది నిత్యం జరిగే ప్రక్రియ. దీనిని కొనసాగిస్తూ తగిన సూచనలు ఇస్తుంటాం. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి. లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, అతివేగంతో వాహనాలు నడపరాదని, వారిలో చైతన్యం కలిగిస్తుంటాం.

ప్రశ్న:ఏడాదికి జిల్లాలో ఎన్ని వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతాయి.? వాహన యజమానులకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి.?

ఎంవిఐ : ఏడాదికి సుమారు పదివేల వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతూ ఉంటాయి. వాహనదారులకు నియమితులయ్యే డ్రైవర్లకు లైసెన్స్ ఉందా లేదా అన్నది యజమానులు గ్రహించాలి. కచ్చితంగా వాహనం రిజిస్ట్రేషన్ చేసి ఉండాలి. ప్రమాదాల బీమా చెల్లించి ఉండాలి. పర్మిట్, ఫిట్‌నెస్, వాహనాలకు కలిగి ఉండాలి. వాహనం కెపాసిటీ బట్టి ప్రీమియం చెల్లించి ఉండాలి. ఇవన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా యజమానులు చూసుకోవాల్సి ఉంటుంది. వీటిపై మా శాఖ కు సహకరించాలని కోరుతున్నాం.

ప్రశ్న : సిబ్బంది కొరత ఉందా.? జిల్లా కేంద్రంలో మీ కార్యాలయం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు.?

ఎంవిఐ : సిబ్బంది కొరత అంటూ ఏమీ లేదు. ఉన్న సిబ్బందితోనే కొనసాగుతోంది. పుట్టపర్తి నూతన జిల్లా కావడంతో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ప్రధాన కార్యాలయం హిందూపురంలోనే కొనసాగుతోంది.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగం, శాసన, పరిపాలన, న్యాయవ్యవస్థలను సరైన మార్గంలో నడిపించే చక్కటి ముసాయిదా పత్రం అని, రాజ్యాంగాన్ని అక్షరబద్దంగా స్ఫూర్తితో కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని యునైటెడ్ సిటిజన్ ఫోరం ప్రెసిడెంట్ ఎల్.ఆర్.అబ్దుల్ రసూల్ తెలిపారు. భారతీయ రాజ్యాంగంపై విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం నెలవారి కార్యాచరణలో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు భారత స్వాతంత్ర శతాబ్ది ఉత్సవాలను 'నేను ఎలా జరుపుకోవాలని అనుకుంటున్నాను' అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఆదివారం ద్వారకా నగర్‌లోని నారాయణ స్కూల్లో విద్వాన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎజి.రాజమోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. కన్వీనర్ రాజమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను వీలైనన్ని ఎక్కువ చదివి శాస్త్రీయ దకృథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ సిటిజన్ ఫోరం కోకన్వీనర్లు పి.శ్రీనివాసరావు, ఎంఎన్.రాజు, యమున, సురేష్, నగర నాయకులు బాలకష్ణ, సంత, ఉషా, విరూపాక్ష, రామాంజనేయులు హాజరయ్యారు.

వెహికల్ అండర్‌పాస్‌ల ఏర్పాటుకు చర్యలు

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

పరిశీలన చేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టర్

జిల్లాలో పలుచోట్ల వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ లేఖ రాశారు. వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు విషయమై ఆదివారం నాడు నగరంలోని రుద్రంపేట, కళ్యాణదుర్గం రోడ్డు, బళ్లారి రోడ్డు, తపోవనం సర్కిల్లో ప్రమాదంలో జరుగుతున్న ప్రాంతాలను నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల పలు ప్రాంతాల్లో జరిగిన పెద్ద ప్రమాదాల నేపథ్యంలో ప్రజా భద్రత కోసం, ట్రాఫిక్ సమస్యలను పరిష్కారం చేయడం కోసం చాలా చోట్ల వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఎంపీ తెలిపారు. జిల్లాలో 12 ప్రాంతాల్లో వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. కేంద్రంతో మాట్లాడి వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ తెలియజేశారు.

ఎంపికైన క్రీడాకారులు రవిసాత్విక్, వరుణ్‌సాయినాయుడు, జి.నవదీప్

సౌత్ జోన్ అండర్-16 బాలుర క్రికెట్ జట్టుకు 'అనంత' క్రీడాకారులు

ప్రజాశక్తి-అనంతపురం

ఎసిఎ సౌత్‌జోన్ అండర్-16 బాలుర క్రికెట్ జట్టుకు అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా సెక్రటరీ మధుఆచారి ఆదివారం తెలిపారు. రవి సాత్విక్(ఎసిఎ), వరుణ్‌సాయినాయుడు(పిటిసి), జి.నవదీప్(బత్తలపల్లి) ఎంపికయ్యారని, వీరు జోనల్ మ్యాచ్‌లకు ముందు విశాఖపట్నంలో ఎముక పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. రవి సాత్విక్ రైట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్ అండ్ రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్ అని విజయనగరంలో జరిగిన ఎసిఎ సౌత్ జోన్ అండర్-16 ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నీలో రాణించాడన్నారు. 4 మ్యాచుల్లో ఒక సెంచరీతో సహా 269 పరుగులు చేసి 9 వికెట్లు తీశాడన్నారు. వరుణ్‌సాయినాయుడు రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్. 4 మ్యాచుల్లో 20 వికెట్లు(రెండు సార్లు 4 వికెట్లు) సాధించాడన్నారు. బత్తలపల్లి మండలంలోని మాల్య వంతం గ్రామానికి చెందిన జి.నవదీప్ రైట్ ఆర్మ్ మీడియం పేసర్, స్పిన్నర్ అండ్ రైట్ హ్యాండ్ బ్యాటర్. 4 మ్యాచుల్లో 15 వికెట్లు సాధించాడన్నారు.

రైతుల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం

జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు

ప్రజాశక్తి-ఉరవకొండ

రైతు కుటుంబాల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు తెలిపారు. జై కిసాన్ ఫౌండేషన్, సత్యసాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో ఆదివారం ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో వజ్రకరూరు మండలంలోని పొట్టిపాడు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాగమల్లి ఓబులేసు, వజ్రకరూరు పోలీసులు రాము, సిద్ధార్థ హాజరై ప్రారంభించారు. శిబిరంలో 70 మందికి పరీక్షలు నిర్వహించగా 15 మందిని ఆపరేషన్ కోసం సోమవారం బళ్లారి ఆసుపత్రికి తీసుకెళ్తామని ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి కోఆర్డినేటర్ రఫిక్ బృందం తెలిపారు. మిగిలిన వారికి కంటి జాగ్రత్తలపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు నరసింహారెడ్డి, వాలంటీర్ల బృందం, ఆశా వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

యువత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

యువత అన్ని రంగాల్లో సాధించేందుకు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలిపారు. ఆదివారం నాడు ఆర్డీటీ ఎకాలజీ సెంటర్లో వధాన్య జన సొసైటీ 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. యువత గొప్ప ఆలోచనలతో కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. సరికొత్త ఆవిష్కరణలతో సమాజ శ్రేయస్సుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. వధాన్య జన సొసైటీ చేస్తున్న కార్యక్రమాలు, వారి ఆలోచనలతో నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అభినందించారు. సమాజం గురించి ఆలోచించే యువత వధాన్య జన సొసైటీలో ఉన్నారని, వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ వధాన్య జన సొసైటీ కార్యక్రమాలను అభినందిస్తూ, మరింత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ, టిఎస్ రాష్ట్ర ఐటీ అడ్వైజర్ డా॥జెఎ.చౌదరి, ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, కన్ఫామ్ టికెట్ సీఈవో శ్రీపాద వైద్య, ప్రముఖ ఐటీ నిపుణుడు రామ్‌కుమార్ వర్మ, పర్యావరణవేత్త లెనిన్ బాబు, డిస్కవరీ అనిల్, వధాన్య జన సొసైటీ ఫౌండర్ అశోక్ పడపాటి, వధాన్య జన సొసైటీ కో ప్రెసిడెంట్ అరుణ్, వధాన్య మిత్ర బందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వకులశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

ప్రజాశక్తి -అనంతపురం

స్వకులసాళి చేనేత సమాజం, విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పడూ ఉంటుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గుత్తి రోడ్డులోని అంబా భవాని దేవాలయ కమిటీ, స్వకుల సాళి (చేనేత)సమాజం సంయుక్త ఆధ్వర్యంలో 2024 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో 978 మార్కులు సాధించిన ఎస్.వైష్ణవికి ఎంపీ ప్రతిభా పురస్కారం ప్రధానం చేశారు. పదవ తరగతి ఫలితాల్లో 577 మార్కులు సాధించిన ఎస్.లక్ష్య, జె.యశస్విని, విద్యార్థులకు ఆడిటర్ భాను ప్రకాష్ బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అంబా భవానీ ఆలయ ధర్మకర్త, ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జూజూరి సురేష్ బాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్.రాజేంద్రప్రసాద్, కార్యదర్శి జె.మురళీకృష్ణ, ట్రెజరర్ ఎ.ప్రభాకర్, బిల్డర్ చిల్లర వెంకటరమణ, రిటైర్డ్ డాక్టర్ జగన్నాథ్, ప్లానర్ మంజునాథరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

23న డిఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నా : సిపిఎం

ప్రజాశక్తి-గుంతకల్లు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

గుంతకల్లు పట్టణానికి అనుసంధానంగా ఉన్న రైల్వే పరిసర ప్రాంతాల్లో రైల్వే ఇంజినీరింగ్ అధికారులు నిర్మించిన అడ్డుగోడలు తొలగించడంలో నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 23వ తేదీ సిపిఎం, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక హంపి రెడ్డి భవనంలో ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వే అధికారులు పట్టణానికి అనుసంధానంగా ఉన్న రైల్వే ప్రాంతాల్లో రహదారులు లేకుండా అడ్డుగోడలు నిర్మించడం సరైంది కాదన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ సిపిఎంతో పాటు అనుబంధ విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకూ సంతకాల సేకరణ చేపట్టి 23న రైల్వే డివిజన్ మేనేజర్(డిఆర్ఎం) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాలని పార్టీ తీర్మానం చేసిందన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే డిఆర్ఎంకు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, నాగరాజు, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు షబ్బీర్, చొక్కా సునీల్ కుమార్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలు

జాయింట్ కమిటీ ఏర్పాటుకు హామీ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మంత్రి నారాయణను కలిసిన మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు నాగభూషణ, ఉమామహేశ్వరరావు

మున్సిపల్ ఇంజినీరింగ్ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కమిటీ ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం(సిఐటియు) నాయకులు చేసిన విజ్ఞప్తిపై మున్సి పల్ శాఖ మంత్రి పి.నారాయణ సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కప్పల నాగభూషణ, ఉమామహేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు శనివారం నెల్లూరు నగరంలో మంత్రిని కలిసి బకాయి వేతనాలు, ఇంజినీరింగ్ కార్మికుల వేతనాల పెంపు, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి, కరోనా సమయంలో పని చేసిన కార్మికుల ను ఆప్కాస్‌లో చేర్చడం, కార్మికుల సమస్యలపై చర్చించడానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలోనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆయా సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అలాగే నాగభూషణ కూమార్తె షణ్ముఖ సాయిప్రియ ఐదో తరగతి చదువుతోందని, ఆర్చరీలో స్టేట్, నేషనల్ లెవెల్‌లో మంచి ప్రతిభ కనబరచినట్లు తెలుసుకున్న మంత్రి షణ్ముఖ కోచింగ్ కోసం రెండేళ్ల ఫీజు రూ. 25వేలను చెక్ రూపంలో సోమవారం లోపు ఇస్తానని హామీ ఇచ్చారు.

సంజీవకుమార్‌ను సన్మానిస్తున్న మాజీ సైనికుల సంఘం సభ్యులు

సంజీవకుమార్‌కు మాజీ సైనికుల ఘన సన్మానం

ప్రజాశక్తి-అనంతపురం

విజయవాడలో ఈ నెల 15వ తేదీ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సిఎం మార్చ్ ఫాస్ట్ పరేడ్‌లో పాల్గొన్న సంజీవ కుమార్‌ను ఆదివారం నగరంలోని హెచ్ఎల్‌సి కాలనీలో ఉన్న మాజీ సైనికుల కార్యాలయంలో సంఘం అధ్యక్షులు కెప్టెన్ షేకన్న, ప్రధాన కార్యదర్శి కెప్టెన్ పట్నం ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంజీవకుమార్ మాజీ సైనికుల కంటిన్జెంట్‌లో పాల్గొని జిల్లా మాజీ సైనికులకు మంచి పేరు తేవడంతో పాటు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డి, గొల్ల ఈశ్వరయ్య, తలమర్ల కృష్ణ, రామ్‌గోపాల్, నాగరాజు, బి.ఎ.హుస్సేన్, ఇస్మాయిల్, షఫీ, పి.బాబా, బాలస్వామి, పెంచలయ్య, మదార్ సాహెబ్, అబ్దుల్‌వహాబ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మ సీతారామ ఆలయాన్ని సందర్శించిన శిక్షణ కలెక్టర్

శింగనమల : పురాతన ఆత్మ సీతారామ ఆలయాన్ని ఆదివారం శిక్షణ కలెక్టర్ వినూత్న సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు అర్చకులు, గ్రామస్తులు ఆలయ విశిష్టతను తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఆమె వెంట అర్చకులు లక్ష్మణరావు, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, వీఆర్వో తాతయ్య, టిడిపి నాయకుడు సత్యనారాయణ, ఎస్ఎంసి ఛైర్మన్ సురేష్ కుమార్, నాయకులు వెంకటేష్, నాగమణి, డీలర్లు రాయల్ సత్తి, వెంకటనారాయణ, శివయాదవ్, సూర్య ప్రకాష్, నరేష్, విజయ్, కుమార్ ఉన్నారు.

ఆత్మ సీతారామ ఆలయ ఆవరణలో శిక్షణ కలెక్టర్ వినూత్న

తుంగభద్ర గేట్ అమర్చడంలో ఇంజినీర్ల కృషి అమోఘం

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

కర్నాటకలోని తుంగభద్ర డ్యాంలో గల్లంతైన 19వ గేట్ స్థానంలో స్టాప్ లాగ్‌ను దిగ్విజయంగా ఏర్పాటు చేయడంలో ఇంజినీర్ల కృషి అమోఘమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డ్యాం గేట్ కొట్టుకుపోవడంతో రాయలసీమ ప్రాంత రైతులు ఆందోళన చెందా రని, ప్రధానంగా అనంతపురం జిల్లా రైతులు తీవ్ర నిరాశలోకి వెళ్లిపోయారన్నారు. ఈ పరిస్థితుల్లో తుంగభద్ర బోర్డు అధికారులు, ఇంజినీర్లు, వందలాది మంది సిబ్బంది చమటోడ్చి స్టాప్ లాగ్ అమర్చే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన నిపుణులు కన్నయ్యనాయుడు, మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పర్యవేక్షక ఇంజినీర్ శ్రీకాంత్‌రెడ్డి, పనుల్లో రేయింబవళ్లు చెమటోడ్చిన ఇంజినీర్లు, నిపుణులైన కార్మికులు, క్రేన్ ఆపరేటర్లు, ప్రత్యక్షంగా, పరోక్షంగా చేయూతనంది ంచిన ప్రతి ఒక్కరికీ అనంతపురం జిల్లా ప్రజలు, రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాని విశ్వ తెలిపారు. ముఖ్యంగా వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించిన కర్నాటక సిఎం సిద్ధరామయ్య, నాలుగు రోజుల పాటు అక్కడే ఉండి పర్యవేక్షించిన మంత్రి జమీర్ అహమ్మద్ ఖాన్, మండలి కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి, తదితరులకు విశ్వ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం శుభ పరిణామం : మంత్రి

బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన మంత్రి సవిత, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం శుభ పరిణామమని బిస సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. ఎమ్మెల్యే సురేందద్రబాబు సహకారంతో పట్టణంలో కొన్ని రోజులుగా జరుగుతున్న కెపిఎల్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రితో పాటు ఉమ్మడి జిల్లా ఎంపిలు అంబికా లక్ష్మీనారాయణ, బికె.పార్థ సారధి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరామ్, ఎంఎస్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామీణ యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేస్తున్న కృషి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో అన్ని ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తూ సమాజాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రాణి సుస్మిత, డీఎస్పీ రవిబాబు, సిఐలు హరినాథ్, నాగరాజు, నాయకులు మోరేపల్లి మల్లికార్జున, లక్ష్మీనారాయణ, పాపంపల్లి రామాంజనేయులు, వైపి.రమేష్, గొల్ల వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

నాగరాజును సన్మానిస్తున్న ఈవో అక్కిరెడ్డి

శ్రావణ మాసం రెండో ఆదివారం పురస్కరించుకుని మండలంలోని పంపనూరు గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో అనంత ఘంట సాల ఆరాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత తహశీల్దార్ పాలసముద్రం నాగరాజు బృందం భక్తి గీతాలు ఆలపించారు. అలాగే ఇషాన్ ఆయుర్వేద కేంద్రం ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వారినా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.అక్కిరెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కమనీయం శ్రీవారి కళ్యాణం



శ్రీవారి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఉరవకొండ : శ్రావణమాసం.. శ్రవణ నక్షత్రం.. శ్రీవేంకటేశ్వరస్వామి పుట్టినరోజుగా భావించే పరమ పవిత్ర మైన ఈ రోజున పట్టణంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం 'శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండవగా నిర్వహించారు. ప్రాతఃకాలం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు, యాగం, పూర్ణ హారతి, మహా మంగళహారతి, తదితర ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం 12:15 గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరుడి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే 'దగ్గుపాటి'ని కలిసిన డాక్టర్ రమణనాయక్

ఎమ్మెల్యే 'దగ్గుపాటి'ని కలిసిన డాక్టర్ రమణనాయక్

శింగనమల : అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని ఎపిజిడిఎ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జనరల్ సర్జన్ డాక్టర్ రమణనాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో సత్కరించారు. ఆయన వెంట గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ నాయక్ ఉన్నారు.

ఎమ్మెల్యే జయరామ్‌కు రేషన్ డీలర్ల సన్మానం

పామిడి : పట్టణ చౌక ధాన్యం డిపోల డీలర్లు ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను ఆలూరు పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కత్రిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, రామాంజనేయులు, బొమ్మామోహన్, సుంకప్ప, శ్రీరాములు, అప్పన్నగారి కుమార్, కరూరు శివ, తిమ్మప్ప, కొండాపురం రాజు, గురుస్వామి, వెంకటేష్, రాజు, జాఫర్, ఎర్రిస్వామి, పామిడి పట్టణ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వాహనాల తనిఖీ.. నలుగురు అరెస్టు..

రాయదుర్గం : పట్టణ శివారులో బళ్లారి రోడ్డులో వెలసిన కుంటు మారెమ్మ ఆలయ సమీపంలో శనివారం అర్ధరాత్రి పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో ఓ కారులో ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా అనిపించడంతో సోదా చేయగా గ్యాస్ సిలిండర్లు, కటింగ్ మిషన్లు ఉండటాన్ని గమనించారు. వారిని విచారిస్తుండగా ఇద్దరు పరారయ్యారు. నలుగురు వ్యక్తులు, కారు, అందులోని గ్యాస్ సిలిండర్లు, కట్టర్లను స్టేషన్‌కు తరలించి పోలీసులు విచారణ చేపట్టారు. ఇటీవల చదం గ్రామ సమీపంలోని ఆలయంలో చతుర్ముఖ పశుపతినాథ్ విగ్రహం ధ్వంసం, డి.హీరే హాల్ మండలంలోని ఓఎంసీ స్థలంలో సిబిఐ జప్తు చేసిన వాహనాల చోరీ యత్నం సంఘటనలతో వీరికి ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

తుంగభద్ర ఎగువ కాలువలో మృతదేహం

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలంలోని నాగలాపురం గ్రామ సమీపంలో తుంగభద్ర ఎగువ కాలువలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకురాగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కర్నాటకలోని బళ్లారి వైపు నుంచి తుంగభద్ర ఎగువ కాలువలో మృతదేహం కొట్టుకొని వచ్చి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

బైక్, లారీ ఢీ.. వ్యక్తికి గాయాలు

పుట్లూరు : ద్విచక్ర వాహనం, లారీ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని ఎ.కొండాపురం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు.. పెద్దపప్పూరు మండలంలోని వరదాయపల్లి గ్రామానికి చెందిన కంబగిరి, రమేష్ ద్విచక్ర వాహనంపై వెళుండగా కొండాపురం స్పీడ్ బ్రేకర్ల వద్ద అనంతపురం వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కంబగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

బోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపప్పూరు : స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆదివా రం స్థానిక చిదంబరస్వామి దేవస్థానం ఆవరణలో సిపిఎం, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బోస్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదినారాయణ, చింతా పురుషోత్తం సుభాష్ చంద్రబోస్ సేవలు, ఆశయాలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు సిపిఎం, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు. .

అనవసరంగా కేసులు నమోదు చేయడం తగదు

ఆత్మకూరు : అనవసరంగా కేసులు నమోదు చేయడం తగదని, అవసరమైతే న్యాయం కోసం ఉద్యమాలు చేయడానికి కూడా వెనకాడబోమని ఎపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నరేష్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామంలోని రైతు దంపతులు సూర్యచంద్రరెడ్డి, చిదంబ రమ్మలకు చెందిన వ్యవసాయ భూమిలోకి అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వచ్చి బెదిరించ డంతో పాటు కేసులు పెట్టారు. ఈ విషయం నరేష్‌కుమార్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆదివారం ముకుందాపురం వెళ్లి బాధిత రైతు దంపతులను పరామర్శించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అలాగే వ్యవ సాయ భూమిని పరిశీలించారు. ఆయన వెంట సంఘం నాయకులు సోమందేపల్లి రవీంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మిడుతూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పెద్దవడుగూరు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని పలువురు నాయకులు తెలిపారు. మండలంలోని మిడుతూరు గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివా రం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బాల్యంలోనే వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగారన్నారు. సమాజంలో అస్పృశ్యతను అరికట్టి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలక పాత్ర పోషించార న్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని అమలు చేయడంతో తీవ్ర లోపం ఉందని, దీనివల్ల దేశంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పథంతో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

'సే నో టు డ్రగ్స్' పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

'డ్రగ్స్ రహిత అనంత' పోస్టర్లు విడుదల

అనంతపురం : డ్రగ్స్ రహిత అనంతపురం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పంగల్‌రోడ్డులోని ఆర్‌డిఇ ఎకాలజీ సెంటర్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ 'సే నో టు డ్రగ్స్' క్యాంపెయిన్ పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత అనంతపురం ధ్యేయంగా డ్రగ్స్ వాడకం వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతాయనే అంశంపై వివిధ మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ పోస్టర్లు డిజైన్ చేశారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి, జయచౌదరి, ప్రజా గాయకుడు లెనిన్ బాబు, అరకు కాఫీ వ్యవస్థాపకులు రామ్, వధాన్య అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అనంతపురం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని రియా హాస్పిటల్ ఆధ్వర్యంలో వారం రోజుల(14 నుంచి 20వ తేదీ వరకు) పాటు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి ఆదివారం విశేష స్పందన లభించింది. శిబిరంలో ఉచితంగా షుగర్, బిపి పరీక్షలతో పాటు ఈసీజీ, గుండె, కిడ్నీ, లివర్, థైరాయిడ్, నరాలు, తదితరాలకు సంబంధించిన రూ. 4వేల ఖరీదైన పరీక్షలను కేవలం రూ. 999కు చేశారు. శిబిరంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మోదుపల్లి లక్ష్మీప్రసాద్, సీఈఓ మురళీకృష్ణ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మోదుపల్లి ఉదయ్‌కుమార్, డాక్టర్ దేవినేని గీత పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

ఆర్‌పిఎల్ క్రికెట్ టోర్నీ విన్నర్స్ ఫ్రెండ్స్ టీం

ప్రజాశక్తి-రాయదుర్గం

విన్నర్స్ ఫ్రెండ్స్ టీంకు ట్రోఫీ, రూ. లక్ష చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దాతల సహాయంతో 15 రోజులుగా జరుగుతున్న రాయదుర్గం ప్రీమియం లీగ్ (ఆర్‌పిఎల్) క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, చేనేత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ టంకశాల హనుమంతు, టిడిపి డి.హిరేహాల్ మండల కన్వీనర్ గొడిశలపల్లి హనుమంతరెడ్డి హాజరై విన్నర్స్ ఫ్రెండ్స్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 1 లక్ష, రన్నర్స్ సౌద్ టీంకు రూ. 40 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విజయ లెవెన్స్ జట్టుకు రూ. 20 వేల చెక్కులను అందజేశారు. క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు.

In The Court of The IV th Addl. District Judge, Ananthapuramu
O.S.No:02/2024

Between :
G.Ankamma and others **...Plaintiffs**
And
Gandlapenta Jayarami Reddy and others
...Defendants

Notice To Defendant No:6,9,10,12,16, 17,18 and 19

D6: Manabolu Sreeramulu S/o M.Obanna, R/at Hanimireddypalli Village, Ananthapuramu Rural Mandal,
D9: Patnalu Khadar Vali S/o P.Gudam Saheb, R/of Kokkanti Cross, Tanakal Mandal, Sri Sathya Sai Dist.
D10: Sreeramulu S/o S.Vajragiri, R/of Thopudurthi Village, Athmakur Mandal,
D12: Nakka Saraswathi W/o N.Sreenivasulu,
D16:C.Saroja W/o N.Parthasarathi Both are R/at D.No:12/673-A, Obuladeva Nagar, Ananthapuramu
D17:T.Rajanna S/o T.Chinna Madanna,
D18:T.Narayana S/o T.Rajappa,
D19:T.Peddanna S/o T.Madappa,
All are R/at Thopudurthi Village, Athmakur Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 06/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
బి.వి.శేషాద్రి, కె.ఎన్.రామాంజినేయులు
అడ్వకేట్స్, అనంతపురం,సెల్:8639377609

In The Court of The Ist Addl. Junior Civil Judge, Ananthapuramu
E.P.No:414/2023 in O.S.No:1791/2022

Between :
Saddikuti Vasavi **...Decree Holder**
And
Jampala Anjinamma **...Judgement Debtor**

Notice To J.Dr

To,
Jampala Anjinamma W/o J.Sardhanappa, R/at D.No:5-31, Athmakur (V) and (M) Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 27/08/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎస్.పి.శ్రీనివాసులు
అడ్వకేట్, అనంతపురం,సెల్:9440753607

In The Court of The IInd Addl. Junior Civil Judge, Ananthapuramu
E.P.No:456/2022 in O.S.No:273/2021

Between :
Madamanchi Gangadhar Naidu
...Decree Holder
And
Allu Subbarayudu **...Judgement Debtor**

Notice To J.Dr

To,
Allu Subbarayudu S/o Ramudu, R/at Muntimadugu Kothapalli Village, Garladinne Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 09/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎస్.పి.శ్రీనివాసులు
అడ్వకేట్, అనంతపురం,సెల్:9440753607

In The Court of The Ist Addl. Junior Civil Judge, Ananthapuramu
E.P.No:397/2023 in O.S.No:1201/2019

Between :
Madamanchi Vijayabhaskar
...Decree Holder
And
S.Masood Vali (Died) by his L.Rs,
S.Masood Bee and others
...Judgement Debtors

Notice To J.Dr No:1, 2 & 3

J.Dr 1:S.Masood Bee W/o Late S.Masood Vali
J.Dr 2:S.Babavali S/o Not Known, Contractor
J.Dr 3:S.Munni W/o S.Babavali
All are R/at D.No:7-469, 4th Cross, Rahamath Nagar, Ananthapuramu, Presently R/at D.No:1-79, A.Narayanapuram Village, Ananthapuramu

పై నెంబరు కేసులో J.Drs అయిన మీ హాజరు నిమిత్తం 24/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎస్.పి.శ్రీనివాసులు
అడ్వకేట్, అనంతపురం,సెల్:9440753607

In The Court of The Prl. Junior Civil Judge, Ananthapuramu
O.S.No:887/2023

Between :
Bollineni Ramanaidu **...Plaintiff**
And
Shaik Masthan Vali **...Defendant**

Notice To Defendant

To,
Shaik Masthan Vali S/o Nabi Rasool, R/at D.No:18-296-E18, Venugopal Nagar, Ananthapuramu, Presently C/o Nazeer Basha, D.No:5-65-A1, M.G.Street, Opp:Z.P.High School, for Boys, Rompicherla Village & Mandal, Thirupathi Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 23/08/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎస్.పి.శ్రీనివాసులు
అడ్వకేట్, అనంతపురం,సెల్:9440753607

In The Court of The Ist Addl. Junior Civil Judge, Ananthapuramu
I.A.No:947/2018 in O.S.No:483/2018

Between :
G.Radha Rani **...Petitioner/Plaintiff**
And
C.V.Lakshmamma and others
...Respondants/Defendants

Notice To Respondant No:7 and 8

R7: Chakali Rajini D/o Late Sunkanna
R7: Chakali Sujatha D/o Late Sunkanna
Both are R/at D.No:20-197, Ambarapu Street, Old Town, Ananthapuramu

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 27/08/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎల్.కె.సుధీంద్రనాథ్,టి.నీరజ,
అడ్వకేట్స్, అనంతపురం,

In The Court of The Prl. Senior Civil Judge, Ananthapuramu
E.P.No:31/2024 in O.S.No:38/2023

Between:
Atakari Vijaya Kumar **...Petitioner/D.Hr**
And
Smt.Sourigari Tejovathi Devi
...Respondant/J.Dr

Notice to J.Dr U/o 21 Rule 64 C.P.C

To,
Smt.Sourigari Tejovathi Devi D/o S.Sreenivasulu , W/o Kamisetty Sai Veera Prasad, R/of D.No:4/734/38, 5th Road, Mahaboob Towers, Ananthapuramu.

డిక్రీ హోల్డరుకు రావలసిన E.P.మొత్తము వసూలు చేయుటకు గాను E.P.లోని షెడ్యూలు ఆస్తులను జప్తు చేసి యున్నారు. సదరు E.P.వేలము షరతులు నిర్ణయించుటకు మీ హాజరు నిమిత్తం 22/08/2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. అందుకు మీకు ఆక్షేపణలు ఉన్న యెడల సదరి దినము ఉదయం 10:30 గం॥లకు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు యందు హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమునందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
S.GOPI, Advocate,
Anantapuramu. Cell:9440989424

In The Court of The Senior Civil Judge, Gooty
E.P. No:25/2022 in O.S. No:241/2014

Between :
B.Chandra Sekhar **...Petitioner/D.Hr**
And
P.Praveen **...Respondant/J.Dr**

To,
Penukonda Praveen D/o P.Sadiq Ali, Working as Supervisor, SBR Vehicle Finance and Insurance, Tadipatri Town, Ananthapuramu.

J.Dr కి Order 21 Rule 64 CPC Notice

డిక్రీ హోల్డరుకు రావలసిన E.P. మొత్తము వసూలు చేయుటకు గాను E.P.లోని షెడ్యూలు ఆస్తిని జప్తు చేసి యున్నారు. సదరు E.P. వేలము షరతులు నిర్ణయించుటకు మీ హాజరు నిమిత్తం 30/08/2024 వ తేదిన వాయిదా వేసి యున్నారు. అందుకు మీకు ఆక్షేపణలున్న యెడల సదరి దినము ఉదయం 10:30 గం॥లకు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు యందు హాజరు కావలెను.లేని యెడల మీ పరోక్షము నందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.KRISHNAIAH, Advocate, Tadipatri
T.DHANUNJAYA, Advocate, Gooty

In The Court of The Senior Civil Judge, Gooty
H.M.O.P. No:156/2023

Between :
Kammagalla Bhargavi **...Petitioner**
And
Mallepogula Sivaiah **...Respondant**

Notice to Respondant

To,
Mallepogula Sivaiah S/o Late M.Narayana, Privete Driver, R/of D.No:5/5,C.Bandameedapalli Village, Singanamala (Post) and Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 06/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.KRISHNAIAH, Advocate, Tadipatri
T.DHANUNJAYA, Advocate, Gooty